విశాలాంధ్ర గుంటూరు జిల్లా

డాక్టర్ కేవీఎస్ సాయి ప్రసాద్‌కు అభినందనలు

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధ్వర్యంలో ఇటీవల కేరళలో బాల్య అభివృద్ధి కోసం సంరక్షణ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు జరిగాయి. మంగళగిరికు చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కేవీఎస్ సాయి ప్రసాద్ పాల్గొని పిల్లలకు శిక్షణ తరగతులు బోధించారు. కోఆర్డినేటర్, ట్రైనర్‌గా పాల్గొని శిక్షణ ఇచ్చారు. ఇందుకుగాను ఆయనకు ప్రశంసా పత్రం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కేవీఎస్ సాయి ప్రసాద్‌కు సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు, పి.బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, సీఐటీయూ నాయకులు ఎం.బాలాజీ మంగళవారం అభినందనలు తెలిపారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 42వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారం, మహమ్మద్ హుస్సేన్ జ్ఞాపకార్థం వారి కుమారుల సంయుక్త సహకారంతో మంగళగిరి పట్టణంలోని 8 మంది చిరువ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా లోకేష్ గత నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గ పేద ప్రజలకు, చిరు వ్యాపారులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి మండల అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అనూషకు సన్మానం

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరు జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ యూపీహెచ్‌సీ డాక్టర్‌గా అవార్డు పొందిన డాక్టర్ అనూషను బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గం సభ్యులు కలిసి అభినందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా బీసీ స్వర్ణకార సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్, బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాసరావు, నియోజకవర్గ జాయింట్ సెక్రెటరీ తిరువీధుల కిరణ్, గుంటూరు పట్టణ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర్, పట్టణ ఉప కార్యదర్శి జంజనం వరప్రసాద్, యూపీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి బెంగుళూరులో ఇండియావుడ్ ప్రదర్శన

విశాలాంధ్ర/గుంటూరు: బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఉడ్ వర్కింగ్, ఫర్నీచర్ ప్రొడక్షన్ టెక్నాలజీపై 'ఇండియావుడ్ 2024' ఫిబ్రవరి 22 నుంచి 26వ తేదీ వరకు జరగనుంది. ఇది ఇండియా వుడ్ 13వ ఎడిషన్. ఈ ప్రదర్శనలో 950 పైగా కంపెనీలు, 50 పైగా దేశాల నుంచి 75 వేలకు పైగా వాణిజ్య సందర్శకులు విచ్చేయనున్నారు. ఇది 75 వేల స్క్వేర్ మీటర్ల ఎగ్జిబిషన్ ప్రాంతం. ఈ ఈవెంట్ తాజా ఆవిష్కరణలు, సాంకేతికతపై ఒక అవగాహన అందిస్తుంది. ఎన్నో నెట్‌వర్కింగ్ అవకాశాలను కూడా అందిస్తుంది. ఇండియా వుడ్ 2024 అనేది ఈవెంట్ చరిత్రలో అతిపెద్దది. ప్రపంచంలో ఉన్న పరిశ్రమ నాయకులు, సాంకేతికత సరఫరాదారులు, కొనుగోలుదారులను ఒకచోట చేర్చుతుంది. సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ప్యానెల్ చర్చలు జరుగుతాయి. అత్యాధునిక మెషినరీ, టెక్నాలజీ, మెటీరియల్స్, సామాగ్రి, ఫిట్టింగ్‌లు, హార్డ్‌వేర్, కాంపోనెంట్‌లు, పరిశ్రమ సేవలు ఉంటాయి.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

విశాలాంధ్ర, తెనాలి : మున్సిపల్ కమిషనర్ జశ్వంతరావు ఒంగోలుకు బదిలి అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ఛాంబర్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెనాలి మున్సిపల్ కమీషనర్‌గా నాలుగున్నర సంవత్సరాలు పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ ఛైర్మన్, మాజీ ఛైర్మన్, కౌన్సిలర్లు, ప్రతిపక్ష పార్టీల నాయకుల సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తన బాధ్యతను నెరవేర్చారని, అందుకు సహకరించిన అందరికి, తెనాలి పట్టణ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెనాలిలో రిలీవయ్యి ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు చెప్పారు. మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు, కౌన్సిలర్లు పలువురు అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

స్విమ్మింగ్ అండ్ స్కేటింగ్ ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి: ఆత్మకూరు రోడ్డు వెంబడి గల ఆ మెహబూబా షంషేర్ ఖాన్ మెమోరియల్ స్విమ్మింగ్ పూల్, స్కేటింగ్ సర్కిల్ మంగళవారం రాత్రి రాజ్యసభ సభ్యులు, విజయసాయిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేహదారుడ్యానికి స్విమ్మింగ్, స్కేటింగ్ అందరికీ ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, విద్య, వైద్యం గృహ నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎంతో ప్రాధాన్యత నిస్తూ వారి అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో బీసీలు అధికంగా ఉన్నందువలన బీసీలకు టికెట్టు కేటాయిస్తున్నామని అన్నారు. రాబోయే ఎన్నికలలో వైసిపి పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి, వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఆందోళన

విశాలాంధ్ర-పొన్నూరు: కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పేడ వేసి మలినం చేసిన సంఘవిద్రోహుల చర్యలకు పాల్పడిన దోషులను వెంటనే అరెస్టు చేయాలని పొన్నూరు పట్టణంలో మంగళవారం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి సభ్యులు ఆందోళన చేశారు. సమిత పట్టణ అధ్యక్షుడు తాటికొండ వెంకట శివరామకృష్ణ ఆధ్వర్యంలో విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

హోదా అడగని పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదు..

జంగాల అజయ్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా అడగని ఏ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, గుంటూరు జిల్లా కార్యదర్శి, ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధన సమితి జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ అన్నారు. ప్రత్యేక హోదాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత వైఖరికి నిరసనగా ఏపీకి ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న దీక్షలో భాగంగా మంగళవారం గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష నిర్వహించారు. సమితి జిల్లా అధ్యక్షులు పీవీ మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలను జంగాల ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి ప్రత్యేక తరగతి హెూదా, విభజన హామీలు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమకి ప్రత్యేక నిధులు, విశాఖలో రైల్వే జోన్, కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఇలా అనేక రకాలైన వాగ్దానాలను అనాడు ప్రతిపక్ష హోదాలో బీజేపీ హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. ప్రత్యేక హెూదాతో పాటు రాజధానికి ప్రత్యేక నిధులు ఇస్తామని వెంకటేశ్వర స్వామి సాక్షిగా మాట ఇచ్చిన నరేంద్ర మోదీ మాట తప్పారన్నారు. ఏపీ రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న కనీసం ఆయన శంఖుస్థాపన చేసిన అమరావతి రాజధానిని కూడా కొనసాగించమని చెప్పలేనంత రాక్షసంగా మోదీ ఉన్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు, ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావాలని నమ్మించి మోసం చేసిన ప్రధానమంత్రి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హెూదా ఇవ్వని బీజేపీపై కనీస తిరుగుబాటు, విమర్శ కూడా చేయలేని దుస్థితిలో ఉండటం దౌర్భాగ్యమని అన్నారు. హెూదా సాధన కోసం సీపీఐ, ఏపీకి ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధన సమితి మొదటి నుంచి పోరాటం చేస్తుందని, భవిష్యత్‌లో అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. హెూదా సాధనలో రాష్ట్ర ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పీవీ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడిన శ్రీరామచంద్ర మూర్తిని ఆదర్శంగా తీసుకున్న ప్రధాని మోదీ, మొట్టమొదటి సారిగా పార్లమెంట్‌లో ప్రవేశించినప్పుడు నేలను ముద్దాడి ప్రజాస్వామ్య విలువలు కాపాడతానని ప్రమాణం చేసిన మోదీ ఆనాడు పార్లమెంట్ సాక్షిగా అప్పుడు ప్రధాని మన్‌మోహన్ సింగ్ ఇచ్చిన హామీని ఏవిధంగా తుంగలో తొక్కారో, అదేవిధంగా విభజన చట్టంలో పేర్కొన్న ప్రతి అంశాన్ని తాత్సారం చేస్తున్న వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మోసం చేసిన బీజేపీకి దానికి ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతు పలుకుతున్న రాష్ట్ర పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలకు తెలియజేశారు.

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ 25 ఎంపీ సీట్లు ఇవ్వండి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన కేసుల కోసం ప్రధాని వద్ద మోకరిల్లుతున్నారని ఎద్దేవా చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, కార్యదర్శి మేడా హనుమంతరావు, సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు అవధానుల హరి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, ఏఐటీయూసీ నగర కార్యదర్శి రావుల అంజిబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి ఆదేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి బందారపు యస్వంత్, జనసేవాదల్ నాయకులు నూతలపాటి చిన్న, నాయకులు సుబ్బారావు, గోలి సాయి, బీవీఆర్, ఎగయ్య, అంజి, దేవుని దయ, డేవిడ్ రాజు, నాగుల్ మీరావలి తదితరులు దీక్షలో ఉన్నారు.

బుజ్జి లేని లోటు సీఆర్ నగర్‌కు తీర్చలేనిది

విశాలాంధ్ర-గుంటూరు : చంద్ర రాజేశ్వరరావు(సీఆర్ నగర్) 4వ బ్లాక్ కార్యదర్శి బుజ్జి మృతి సీఆర్ నగర్‌కు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. మంగళవారం ఉదయం అనారోగ్యంతో బుజ్జి మరణించారు. విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు బుజ్జి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం జంగాల, కోట మాల్యాద్రిలు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు నగర్‌లో మౌళిక సౌకర్యాల కల్పనలో, పార్టీ అభివృద్ధిలో బుజ్జి కీలక పాత్ర వహించారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు ఎన్.దేవనాయక్, బాబు తదితరులు ఉన్నారు.

క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రత్తిపాడు శాసన సభ్యులు, తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకతోటి సుచరిత అన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఆడదాం ఆంధ్ర ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు తాడికొండ జీవీకే పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడారు. గతంలో గ్రామీణ ప్రాంతాలలో కొంతమంది మాత్రమే క్రీడలు ఆడేవారన్నారు. క్రీడల ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిందన్నారు. క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి, ఎంపీపీ తాళ్ల భాగ్యలక్ష్మి శివ నాగరాజు, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, సర్పంచ్ తోకల సరోజిని నరసింహారావు, పార్టీ మండల అధ్యక్షులు బి.వెంకటేశ్వర రెడ్డి, యార్డు చైర్మన్ చిమట పూర్ణచంద్రరావు, వైసీపీ నాయకులు బెజ్జం సాయిప్రసాద్, మండల స్పెషల్ ఆఫీసర్ డి.సుధాకర్, ఎంపీడీవో అత్తోట దీప్తి, ఎంఈఓ తెనాలి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సామాజిక న్యాయ మహాశిల్పంగా విజయవాడ నడిబొడ్డున సీఎం వైఎస్ జగన్ ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ప్రతి ఒక్కరూ సందర్శించాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(జీడీసీసీ బ్యాంక్) చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు(లాలుపురం రాము)కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు క్లస్టర్-2 అధ్యక్షులు నూనె ఉమా మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక చుట్టుగుంట నుంచి విజయవాడలో ఆవిష్కరించిన అంబేద్కర్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు సందర్శన యాత్రగా వెళ్ళింది. లాలుపురం రాము, వైసీపీ నేత విడుదల గోపి 5 బస్సులకు జెండా ఊపి లాంఛనంగా ప్రారంబించారు. అనంతరం లాలుపురం రాము మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప దార్శనికుడే కాక సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు తన జీవిత చరమాంకం వరకు కృషి చేసిన అందరివాడని కీర్తించారు. వైసీపీ గుంటూరు క్లస్టర్-2 అధ్యక్షులు నూనె ఉమా మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ అంతరాలు లేని అందమైన సమ సమాజ స్థాపన కోసం అంబేద్కర్ నాడు ఎటువంటి కృషి చేశారో.. నేడు అదే రీతిలో సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాంద్రకుంట గురవయ్య, అచ్చాల వెంకటరెడ్డి, అందుగుల సంతోష్, పడాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెంటు భూముల రిజిస్ట్రేషన్ ఆపేయాలని వినతి



విశాలాంధ్ర-తుళ్లూరు: రాజధాని అమరావతిలో సెంటు స్థలం రిజిస్ట్రేషన్ వ్యవహారంపై రైతులు మండిపడుతున్నారు. రాజధానిలో ఇళ్ళ స్థలాల పంపిణీకి సంబంధించి అక్రమంగా ఏర్పాటు చేసిన ఆర్-5 జోన్ అంశం కోర్టు పరిధిలో ఉండగా ప్రభుత్వం సెంటు స్థలాల రిజిస్ట్రేషన్‌కు జీవో జారీ చేసిందని, పంచాయతీ కార్యదర్శులకు రిజిస్ట్రేషన్ బాధ్యతను అప్పజెప్పిందని మండిపడుతున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేయాలని కోరుతూ మంగళవారం తుళ్లూరులో రైతులు, మహిళలు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

గాంధీజీ సేవలు మరువరానివి



విశాలాంధ్ర-తెనాలి : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని తెనాలి పట్టణంలో అన్ని సంఘాల వారు మంగళవారం గాంధీచౌక్‌లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకురావడంలో గాంధీజీ పాత్ర మరువరానిదన్నారు. అందరూ ఆయన బాటలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. పార్టీలు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఏపీ పునర్విభజన హామీలు అమలు చేయాలి: ఎంపీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదని, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వాటిని అమలు చేయాలని గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ మంగళవారం జరిగిన పార్లమెంట్ అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు. 17వ లోక్‌సభ చివరి సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో చేపట్టబోయే ఎజెండాపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గల్లా మాట్లాడుతూ రామమందిర నిర్మాణంపై తెలుగుదేశం పార్టీ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని అన్నారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఏపీకి ప్రత్యేక హెూదా, అమరావతి అభివృద్ధికి తోడ్పాటు, పోలవరానికి నిధులు, కొత్త రైల్వేజోన్ అభివృద్ధికి సంబంధించిన హామీలను మరోసారి అఖిలపక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఏపీపునర్వ్యవస్థీకరణ చట్టం, సెక్షన్ 93 ప్రకారం 13వ షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా 10 సంవత్సరాల కాలం ముగిస్తుందని, ఇచ్చిన హామీలు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. పార్లమెంట్ సభలో ఖచ్చితముగా దీనిపై మాట్లాడుతామని గుర్తు చేశారు.

స్కానింగ్ కేంద్రాలు తనిఖీ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆన్లైన్‌లో రిజిస్టర్ అయ్యే కొత్త స్కానింగ్ కేంద్రాలను, రెన్యువల్ స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా ప్రోగ్రాం ఆఫీసర్లు తనిఖీ చేయాలని, చట్టాన్ని ఉల్లంఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ మీటింగ్ జరిగింది. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనము పోటీలలో విజయం సాధించిన వారికి నగదు చెక్కులు, ప్రశంసా పత్రములను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాలంటీర్లతో కులగణన సర్వే సహేతుకం కాదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రానికి శాసనసభకు.. లోక్ సభకు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో కుల గణన సమగ్ర సర్వేను వాలం టీర్లతో నిర్వహించడం సహేతుకం కాదని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్య క్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలను నియమించుకున్నామని పదేపదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్, మంత్రులు పేర్కొంటున్న నేపథ్యంలో అదే వాలంటీర్లతో కులగణన సమగ్ర సర్వే నిర్వహించడం ద్వారా అధికార పార్టీకి లబ్ది చేకూరుతుందని విమర్శించారు. కుటుంబాల ఆర్థిక, సామాజిక కులాల సమాచారం అంతా అధికార పార్టీ శ్రేణులకు అందుబాటులోకి రావడం ద్వారా రాబోవు ఎన్నికలు స్వచ్ఛందంగా..పారదర్శకంగా జరగటానికి అవరోధాలుగా మారతాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పథకాల అమలు..సామాజిక సమస్యల పరిష్కారాలు..కులగణన సమగ్ర సర్వే ద్వారా సాధ్యమవుతుందన్నారు. దేశవ్యాప్తంగా త్వరలో నిర్వహించే జనాభా లెక్కల సెన్సెస్‌లో కులగణన చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎన్నికల సమయం ఇస్తున్న వేళ పార్టీ కార్యకర్తలుగా ఉన్న వాలంటీర్లతో నిర్వహిస్తున్న కులగణన సమగ్ర సర్వేను వెంటనే ఆపాలని భారత ఎన్నికలకు సంఘానికి...రాష్ట్ర ఎన్నికల అధికారికి విజ్ఞప్తి చేస్తున్నట్లు లక్ష్మణరెడ్డి వెల్లడించారు.

తాగునీటి సరఫరా పర్యవేక్షణ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తాగునీటి సరఫరాలో ప్రజలకు అసౌకర్యం కల్గితే ఉపేక్షించబోమని, ఇంజినీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరాను పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ కార్యాలయంలో నగరంలో తాగునీటి సరఫరా, పైప్ లైన్ల మరమ్మతులపై ఎస్ఈ, ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా రిజర్వాయర్ల వారిగా ఇంజినీ రింగ్ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఎస్ఈ(ఎఫ్ఏసి) సుందర్రా మిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, శ్రీనివాస్, డిఈఈ రఫిక్, ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సుప్రీంకోర్టు తీర్పు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నానీ) పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ. చంద్రబాబు నాయుడు సభలకు హాజరైన ప్రజానికాన్ని చూస్తేనే తెలుగుదేశం పార్టీకి ప్రజల మద్దతు ఎలా ఉందో అర్థం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి ఎన్ని కుట్రలు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు వెంటే ఉంటారన్నారు.

వైసీపీ నాయకుల కుట్రలు విఫలం : ధూళిపాళ్ల

విశాలాంధ్ర-పొన్నూరు: రా కదలి రా అనే తెలుగు దేశం పార్టీ సభని వైఫల్యం చెయ్యాలని చెప్పి ఎన్నో రకాల కుట్రలు చేశారని, కానీ విఫలమై ఓడిపోయారని పొన్నూరు మాజీ శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎవరైతే ఆర్పిలు, మొన్న జరిగిన చంద్రబాబు మహాసభకు డ్వాక్రా మహిళలు వెళ్లకూడదని, వెళ్తే మీకు ఇచ్చే ఆసరా చెక్కులు, బెనిఫిట్స్ ఆపి వేస్తామని చెప్పటం దారుణమన్నారు. అలా బెదిరించినా మహిళలు ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరయ్యారని తెలిపారు. డ్వాక్రా లీడర్లను ఎదిరించి సభకు వచ్చిన మహిళకు, డబ్బులు రాలేదు, చేక్కులు ఇవ్వలేదు, అని మా దృష్టికి వస్తే, మేము అధికారంలోకి రాగానే ఇస్తామని, అలాగే ఇందుకు కారణమైన ప్రభుత్వ అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ గ్రామాల నుంచి యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, నిరుద్యోగ భృతి, ఉద్యగ కల్పన గురించి యువతకు ఈ సభ ద్వారా భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున సభను ఏర్పాటు చేస్తే ఏక్కడ కూడా పోలీసులు లేరనీ, పోలీస్ అధికారులు కేవలం ముఖ్యమంత్రి కి మాత్రమే సేవ చేస్తున్నారనీ తెలిపారు. తెలుగుదేశం, జనసేన పార్టీ హయాంలో అమరావతి లోనే రాజధాని కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

జగన్‌కు బీసీ సంక్షేమ సంఘం కృతజ్ఞతలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీలో జనగణనలో సమగ్ర కులగణన చేయిస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకున్నందుకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి బీసీలందరి తరపున ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. స్థానిక రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సంఘ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక రంగాలలో జనాభా దామాషా మేరకు వాటా కోటాలు కేటాయించాలంటే, తప్పనిసరిగా కుల గణన జరిగితేనే అన్ని బీసీ కులాల జనాభా వివరాలు తెలుస్తాయన్నారు. ఆ మేరకు బీసీలకు సంక్షేమం, అభివృద్ధిలనందించి, సామాజిక న్యాయం జరపడం ద్వారా బీసీల సాధికారితకు దోహదమవుతుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు జరగని రీతిలో సీఎం జగన్ బీసీలకు మంత్రివర్గంలోను, శాసనసభ, శాసన మండలిలోను, లోక్ సభ, రాజ్యసభ సీట్ల కేటాయింపుల్లోనూ, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులు, నామినేషన్ వర్క్‌లోను 50 శాతానికి పైగా కేటాయించి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కన్వీనర్ కాగితాల స్వాతి గౌడ్, దానా గౌడ్, ఉడత శ్రీనివాస్, తిరువీధుల కిరణ్, ఆల శివాజీ, మంద్రు సత్యనారాయణ, ఎనుముల నరసింహారావు, దామర్ల నారాయణ, కాటు ధనుంజయ్, జంజనం వరప్రసాద్ పాల్గొన్నారు.

జగన్‌ను ఇంటికి పంపటానికి ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌ను ఈవీఎం బటన్ నొక్కి ఇంటికి పంపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. మంగళవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. జగన్ 'సిద్ధం' అని ఇప్పుడు చెబుతున్నాడు కానీ, ఆయన్ను గద్దెదించేందుకు రాష్ట్ర ప్రజలు ఏనాడో సిద్ధమయ్యారని అన్నారు. ఇంతకీ జగన్ ఎన్నికల ముందే పారిపోవడానికి సిద్ధమయ్యాడా లేక ఎన్నికల్లో ఓడిపోయి ఇంటికి పోవటానికి సిద్ధమయ్యాడా లేక జైలులో ఉండిపోవటానికి సిద్ధమవుతున్నాడా అని ప్రజలు హేళన చేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశాడని, నేడు మళ్లీ ప్రజలను మాయమాటలతో మోసం చేసేందుకు వస్తున్నాడన్నారు. సంక్షేమం పేరిట బటన్ నొక్కి ఒక చేత్తో రూ.10 వేలు ఇచ్చి మరో చేత్తో రూ.లక్ష లాక్కుంటూ బతకలేని స్థితికి పేద కుటుంబాలను తీసుకొచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వెంటే ఉన్నారని, బూత్ స్థాయిలో కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. టీడీపీ, జనసేన కూటమి గాలి వీస్తుందని, రానున్న చారిత్రాత్మక విజయాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు.

గత ప్రభుత్వాలు పేదలకు వైకుంఠం చూపాయి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత ప్రభుత్వాలు పేద ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపాయని, జగనన్న ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి, సంక్షేమాలు నిరుపేదల గడప వద్దకే అందిస్తున్నామని తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా తెలిపారు. తూర్పు నియోజకవర్గంలోని 3వ వార్డు బాలాజీ నగర్ జీరో లైన్‌లో సీసీ రోడ్లకు..బీటీ రోడ్ల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు కోటి రూపాయలు వ్యయంతో సీసీ రోడ్డు...బీటీ రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. తూర్పు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే టీడీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గాన్ని భారీ మెజారిటీతో గెలిపించుకుని టీడీపీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోలవరపు జ్యోతి వెంకటేశ్వరరావు, వైసీపీ తోట ఆంజనేయులు, వాకా శ్రీనివాసరెడ్డి, చంటి, లీలాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర, తెనాలి : పట్టణ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెనాలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ హాలులో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఛైర్‌పర్సన్ అధ్యక్షత వహించారు. 31వ వార్డు కౌన్సిలర్ గోగిరెడ్డి మానసారెడ్డి మాట్లాడుతూ తమ వార్డులో పారిశుద్ధ్య పనులు సరిగ్గా జరగడంలేదని దీనికి శానిటరి ఇన్‌స్పెక్టర్ అనూష పనితీరే కారణమని అన్నారు. వెంటనే ఆమెను తన వార్డు నుండి మార్చివేయాలని కోరారు. ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ స్పందించి సమావేశం పూర్తికాగానే ఆమెను పిలిచి మాట్లాడదామని హామీ ఇచ్చారు. అనంతరం అజెండాలోని 33 అంశాలను చదివి ఆమోదించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ యం.జశ్వంతరావు, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగమణి, ఎం.ఈ. నాగమల్లేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ బోధనలు అనుసరణీయం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మహాత్మా గాంధీ బోధనలు అనుసరణీయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మహాత్ముని మార్గంలో నేటి పాలకులు నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈరెంటి వర ప్రసాద్, తల్లమ్ శేఖర్, వలివేటి కృష్ణ, పేరయ్య, రుస్తుం బాబు, కన్నా, పోపురి నరేంద్ర తదితరులు నివాళులర్పించారు.

CHANGE OF NAME

I, **VASUMATHI. S** (old name), W/o. Sakkurthi VaraPrasad, R/o. D.No.4-4-92, 2nd line, Chandramouli Nagar, Guntur-522007, A.P., I, declare that I have changed my name as **VASUMATHI SAKKURTHI** (New Name). Hereafter my name is known and called as **VASUMATHI SAKKURTHI.**

PUBLIC NOTICE

I, **Madamanchi Preethi**, W/o. M. Srikanth, Plot no. 2, Manikanta Towers, 3rd Lane, Ravindra Nagar, New Pattabhipuram, Guntur-522006 would like to bring to the notice of the general public that I recently noticed 2nd page in document No.7807/2022 dated 14-10-2022, executed in my favour registered on the file of S.R.O., Koretipadu, Guntur, missing. If anyone finds the same, please handover it to me at the above address. You will be rewarded for the same. **Contact No. 9000558782.**

Dated 30.01.2024, Guntur

CHANGE OF NAME

I, **NELAPATI SWAPNA** (Old Name), W/o. **VIJAY MACHAVARAPU**, R/o. Door No. 1-11, Annavaram Village, Rompicherla Mandal, Palnadu District - 522603, Andhra Pradesh, have changed my name to **NALLAPATI SWAPNA**. Hereafter my name is known as **NALLAPATI SWAPNA**.

CHANGE OF NAME

I, **NELAPATI NAGESWARARAO** (Old Name), S/o. **NALLAPATI VENKATESWARLU**, R/o. Door No. 1-11, Annavaram Village, Rompicherla Mandal, Palnadu District - 522603, Andhra Pradesh, have changed my name to **NALLAPATI NAGESWARARAO**. Hereafter my name is known as **NALLAPATI NAGESWARARAO**.

దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటీ, వెంగళాయపాలెం (గుంటూరు వెస్ట్), డోరు నెం.16-9బి కాపురస్తులు **లేటు నల్లపాటి నాగయ్య గారి కుమారుడు నల్లపాటి వరదయ్య (సెల్: 94402 59736).** నా పేరిట గుంటూరు రూరల్, వెంగళాయపాలెం నందలి భూమికి చెందిన రెండు దస్తావేజులు నెం. **3094/1966, ద.నెం.1140/1967** ఒరిజినల్స్‌ను **ది.22-12-2023**న ఒక కవరులో పెట్టుకుని నా ఇంటి వద్ద నుండి నల్లపాడు సెంటర్‌కు ఆటోలో జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వసతిగృహాల, గురుకులాల, కేజీబీవీల మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని, విద్యారంగ సమస్యలపై విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందెల నాసర్‌జీ చెప్పారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులు... అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నా రని ఆరోపించారు. కళాశాలలకు ఫీజు రియింబర్స్‌మెంట్ మంజూరు చేయకపోవడంతో... యాజమాన్యాలు ధ్రువీక రణ పత్రాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగం రోజు రోజుకు కుంటుపడిపోతున్న దని, అద్దె భవనాల్లో ఉంటున్న, శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. ఏఐఎస్ఎఫ్ పూర్వ నాయకులు, సీనియర్ న్యాయవాది రావిపాటి వెంకటేశ్వర్లు(ఆర్‌వీ) మాట్లాడుతూ ఏ సమాజమైనా సుస్థిర, సమగ్ర అభివృద్ధి సాధించాలంటే నాణ్యమైన మానవ వనరులు కావాలని, నాణ్యమైన మానవ వనరులు ఎదగాలంటే సమాజానికి నాణ్యమైన విద్య అందించాలన్నారు. ఇప్పటికీ కోట్లాది మంది చదు వుకు దూరంగానే ఉండిపోయారని, స్వాతంత్ర్యానంతరం అందరికీ విద్యను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా రూపొందించేందుకు అంబేద్కర్ వంటి మహనీయులు కృషి చేసినా అమలుకు నోచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం విద్యా వంతులైన నిరుద్యోగుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుందని, ఉద్యోగ కల్పన లేకపోవటంతో నిరుద్యోగుల్లో అశాంతి పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు సమాజాన్ని అధ్యయనం చేయాలని, సమస్యల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలిపారు. ముందుగా ఏఐఎస్ఎఫ్ జెండాను ఆర్‌వీ ఆవిష్కరించారు. సదస్సుకు ముందుగా విద్యా సంఘ పూర్వ నాయకుడు బొంతా భగత్ సింగ్ పాడిన గేయాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నాయకులు గాత్రం భగత్‌సింగ్, నాయుడు శివకుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, మేఘావతుసాయి, జాన్‌వెస్లీ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిజమే దేశానికి దిక్సూచి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : దేశంలోని సకల సమస్యల పరిష్కారం మార్క్సిజం, లెనినిజంతోనే సాధ్యమని సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు దాసరి వరహాలు తెలిపారు. మార్క్సిజం, లెనినిజం ప్రచార వ్యాప్తికై భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు విశాలాంధ్ర, కమ్యూనిజం, న్యూ ఏజ్ పత్రికలు చేర్పించే కార్యక్రమంలో భాగంగా సోమవారం చిలకలూరిపేటలో వివిధ ప్రాంతాలలో కమ్యూనిజం పత్రికలను చేర్పింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని సమస్యల పరిష్కారం కోసం విశాలాంధ్ర, కమ్యూనిజం, న్యూ ఏజ్ పత్రికలను ప్రజానీకంలోకి విస్తృతంగా తీసుకువెళ్లే కార్యక్రమం సీపీఐ చేపట్టిందన్నారు. పత్రికలు, సాహిత్యం ద్వారా, సైదాంతిక అంశాల ఆధారంగా సమాజంలోని రుగ్మతలను రూపుమాపడం కోసం సాహిత్య ప్రక్రియను ప్రజానీకంలోకి విస్తృతంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టుకు ఉందని అన్నారు. దీనిలో భాగంగానే చిలకలూరిపేటలో కమ్యూనిజం పత్రికలు చేర్పించారని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా కార్యవర్గ సభ్యులు చెరుకుపల్లి నిర్మల, షేక్ సుభాని, చౌటుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గాలిగోపురం స్థల పరిశీలన

విశాలాంధ్ర-దుర్గి : గాలిగోపురం నిర్మాణం చేపట్టే స్థలాన్ని మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర స్థపతి పల్లె పరమేశ్వరప్ప పరిశీలించారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు నిదానంపాడులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.2.50 కోట్లతో ఐదు అంతస్తుల గాలిగోపురం(రాజగోపురం) నిర్మించనున్న సంగతి తెలిసిందే. తొలుత ఆలయ అర్చకులు స్థపతికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు ఆయనకు శాలువాతో సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ గ్రామీణ ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల ఐక్యవేదిక స్థానిక ఎన్ఎస్పి కార్యాలయంలోని యూనియన్ కార్యాలయంలో ఫిబ్రవరి 4వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్రంలోని ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల మహాసభ "చలో విజయవాడ" పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ యూనియన్ అధ్యక్షుడు పాశం నాగమల్లేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు కె.బ్రహ్మానందం, ఎం.బ్రహ్మయ్య, షేక్ హుసేన్, రామలింగాచారి, గుంటూరు నుంచి విచ్చేసిన రాష్ట్ర స్థాయి నాయకులు సత్తార్, వలి, శేషశాయి, మురళి కృష్ణ, నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.

కన్నా సమక్షంలో టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: పట్టణంలోని 29వ వార్డులోని తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సుభాని, షేక్ బాజీ, షేక్ ఫైనాన్స్ బాజీ, షేక్ నన్నే కర్రి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు అధికార వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగింది. మాజీ మంత్రి, టీడీపీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ వారికి సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో కండువాలు మెడలో వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ ఎల్లప్పుడూ మైనార్టీలకు అండగా ఉంటుందని తెలియజేశారు.

ఇరు కుటుంబాల ఘర్షణ.. 8మందిపై కేసు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని మతుకుమల్లి గ్రామంలో ఇరుకుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో 8మందిపై కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ తుళ్ళూరి తిరుపతిరావు మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మతుకుమల్లి ఎస్సీకాలనీకి చెందిన మందా విజయరాజు అదే గ్రామానికి చెందిన రావులపల్లి వీరాంజనేయులు పొలంలో కంది మండలు విరవగా అడిగినందుకు వారిరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకొంది. ఇరుకుటుంబాలకు చెందినవారు ఘర్షణకు దిగగా వారిలో మంద విజయరావుకు, రావులపల్లి వీరాంజనేయులుకు గాయాలవ్వగా స్థానికులు వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇరుకుటుంబాల నుండి నలుగురు చొప్పున మొత్తం 8మందిపై కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రాజకీయ స్వార్ధానికి భూహక్కు చట్టాన్ని ఉపయోగించుకుంటున్నారు..

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కొత్తగా ప్రవేశపెట్టిన భూ హక్కు చట్టం రద్దుకై రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తున్న న్యాయవాదుల ఉద్యమ త్యాగాలను రాజమండ్రి బార్ అసోసియేషన్‌లో గల ఒక వర్గంలో కొంతమంది నేతలు వారి రాజకీయ స్వార్ధానికి ఉపయోగించుకుంటున్నారని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్(ఆలా) ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో విమర్శించారు. అయితే ఈ చట్టాన్ని రద్దు చేయాలని గత కొన్ని రోజుల నుంచి ప్రజల పక్షాన రాజకీయాలకు అతీతంగా న్యాయవాదులు విధులు బహిష్కరించి ఉద్యమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ తరుణంలో న్యాయవాదుల ఉద్యమ త్యాగాలను అవమాన పరిచే విధంగా రాజమండ్రి బార్ అసోసియేషన్‌లో ఒక వర్గానికి చెందిన కొంతమంది నేతలు సొంత ప్రయోజనాలు కోసం రాజమండ్రి రూరల్ కాతేరు ప్రాంతంలో జరిగిన చంద్రబాబు నిర్వహించిన బహిరంగ సభకు కొంతమంది నేతలు అత్యూత్సాహంగా భూ హక్కు చట్టం రద్దుకు సహకరించాలంటూ చంద్రబాబు సభకు సంఘీభావంగా వెళ్ళి కలవడం ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల ఉద్యమ త్యాగాలను భ్రష్టుపట్టించారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

ఆధునిక టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లి: మహిళ భద్రత, ఆరోగ్యం వంటి పలు అంశాలలో ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని ప్రముఖ స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు, వెంకటేశ్వర ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చదలవాడ సుధా అన్నారు. కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని మంగళవారం నాడు ఎపి సైన్స్ సిటీ, ఎన్‌సిసి 1వ ఆంధ్రా బెటాలియన్ లు సంయుక్తంగా నిర్వహించిన బాలికల వాయిస్-2024 అనే వర్క్ షాప్‌కు విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాలకు చెందిన పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మంగళవారం జరిగిన వర్క్ షాప్ ముగింపు సభ ముగింపు సభకు సామాజిక కార్యకర్త వేణు ప్రియా, బ్లూ క్రాస్ సొసైటీ నుండి డాక్టర్ పద్మా ప్రియా, ప్రభుత్వ ఆసుపత్రి రిటైర్డ్ సూపరిండెంట్ డాక్టర్ ఎస్.ప్రభావతి, ఎన్‌సిసి 10వ ఆంధ్రా బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.వి.ఎస్. సుదర్శన్‌లు గౌరవ అతిథులుగా హాజరయి మహిళల భద్రత, పునరుత్పత్తి ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, యుక్త వయస్సులోని బాలికల మానసిక కోణాలపై సాంకేతిక పురోగతిపై గురించి ప్రసంగించారు. ఈ సదస్సుకు ఎన్‌సిసి 10వ ఆంధ్రా బెటాలియన్ లెఫ్టినెంట్ అసోసియేట్ ఎన్‌సిసి అధికారి పావని కన్వీనర్‌గా వ్యవహరించారు. ప్రో చాన్సులర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్‌చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది హవా తగ్గించండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది హవా తగ్గించాలని వైసీపీ కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు కౌన్సిల్‌లో డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ చల్లాంచర్ల లక్ష్మీతులసి అధ్యక్షతన జరిగింది. అవ్వారు మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కొత్తా శ్రీను నిత్యం చైర్మన్ ఛాంబర్‌లో అధికారుల పక్కన కూర్చుని ఉండటానికి అతనికి ఉన్న అర్హత ఏమిటని ప్రశ్నించారు. అజెండా అనంతరం కౌన్సిలర్స్ పలువురు గళమెత్తారు. చైర్‌పర్సన్ ఛాంబర్‌లో ఇష్టారాజ్యంగా ఎవరు పడితే వారు కూర్చుంటున్నారని, కొత్త శ్రీను అనే వ్యక్తి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మాత్రమే అని అక్కడ ఎందుకు కూర్చుంటున్నారని కమిషనర్‌ను అడగ్గా ఏదన్నా పని ఉంటే వస్తున్నాడేమో అని ఆయన సమాధానం చెప్పి అతను టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో విధులు మాత్రమే నిర్వహించాలన్నారు. 19వ వార్డులో శానిటేషన్ అధ్వాన్నంగా ఉందని, వార్డులో తిరగలేకపోతున్నామని ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారని అన్నారు. వార్డ్ శానిటరీ సెక్రటరీ, సిబ్బంది అస్సలు స్పందించట్లేదని అవ్వారు అన్నారు. స్మశాన వాటిక ఇప్పటికి అభివృద్ధి కాలేదన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి అయ్యేలా చేయాలని కోరారు. 20వ వార్డ్ వైసీపీ కౌన్సిలర్ మాట్లాడుతూ తన వార్డులో పారిశుధ్యం అధ్వానమని, వార్డు శానిటరీ సెక్రటరీకి ఎన్ని సార్లు చెప్పినా కూడా నిర్లక్ష ధోరణితో ప్రవర్తిస్తున్నదని అన్నారు. మరో కౌన్సిలర్ కుకుట్ల లక్ష్మీ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో ప్రతి అధికారి బద్ధకస్తులుగా తయారయ్యారని, వాళ్ల ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఏ పని చెప్పిన కూడా కావట్లేదని, కావాల్సిన వారి పనులు మాత్రం వెంటనే అవుతున్నాయని అది అందరికీ తెలుసునని అన్నారు. వైసీపీ కౌన్సిలర్ సదనం సత్యవాణి మాట్లాడుతూ కల్వర్టుల బిల్స్ త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. టీడీపీ కౌన్సిలర్ మేరీ గ్రేస్ మాట్లాడుతూ అజెండా ఎప్పుడూ చూసిన ముందు రోజు పంపిస్తారని, పద్ధతి మారట్లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు శానిటేషన్ వర్కర్స్‌ను వాడుకోవడం వలన పట్టణంలో పారిశుధ్యం అధ్వాన స్థితికి చేరుతుందన్నారు. కౌన్సిలర్లు లేవనెత్తిన పలు విషయాలపై కమిషనర్ సమాధానమిచ్చారు.

ఆర్బీకేలో లేగదూడల ప్రదర్శన

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలోని చింతలచెరువు రైతు భరోసా కేంద్రంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఈపూరు, వినుకొండ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు పయ్యావుల శ్రీనివాసమూర్తి, బి.సరోజా దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి.సరోజా దేవి మాట్లాడుతూ నేటి మేలు జాతి దూడలే రేపటి మేలుజాతి పాడి పశువులని, ఇది గమనించి పాడి రైతులు దూడల పోషణ, వాటి యాజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దూడలు పుట్టిన వెంటనే జాగ్రత్తలు పాటించి జున్నుపాలు సమృద్ధిగా తాగించాలని, పశు సంవర్ధక శాఖాధికారుల సూచనలమేరకు లేగ దూడల పెంపకంపై జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏడాదికి ఒక లేగ దూడను పుట్టించే విధంగా రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. గేదెలు గాని ఆవులు గాని ఎదలోకి వచ్చినప్పుడు కృత్రిమ గర్భాధారణ మాత్రమే చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 70 లేగ దూడలు ప్రదర్శనలో పాల్గొనగా ఉత్తమ దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పాల క్యాన్లను అందజేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రదర్శనలో పాల్గొన్న రైతులకి సంజీవని టానిక్స్ క్యాల్షియం నులిపురుగుల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూజెండ్ల పసుపు వైద్యాధికారి డాక్టర్ డీవీ శివాజీ, మొబైల్ వెటర్నరీ క్లినిక్ డాక్టర్ ఎం.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర -వినుకొండ: మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. స్థానిక వినుకొండ వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్ముని అడుగుజాడలలో ఆదర్శవంతమైన అహింస మార్గంలో కులమతాల తారతమ్యం లేకుండా ప్రతి వ్యక్తి కూడా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని వాసవి క్లబ్ అధ్యక్షులు అచ్యుత మోహనరావు ఉద్బోటించారు. రీజనల్ చైర్మన్ పొత్తూరి రాము మాట్లాడుతూ గాంధీ చూపించిన అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సెక్రటరీ చలంకూరి కోటేశ్వరరావు, మాజీ డిప్యూటీ గవర్నర్ బెల్లంకొండ ప్రసాద్, ఇంటర్నేషనల్ వైస్ గవర్నర్ గద్దుపల్లి శ్రీనివాస్, గజవల్లి పవన్ , పేర్నూరి కృష్ణ, మండల కిరణ్, గుడిపాటి చంద్ర , ఇంటర్నేషనల్ మల్టిపుల్ డైరెక్టర్ కజయం విజయలక్ష్మి, వైస్ గవర్నర్స్ జవ్వాది సువర్ణ , లక్ష్మి, దేవతి శైలజ, అనిల్, అప్పలరాజు, పచ్చి పులుసు రామాంజనేయులు, రత్నాకర్, వాసవి మల్టిపుల్ కపుల్స్ అధ్యక్షులు పువ్వాడ సుబ్రహ్మణ్యం, సన్ శక్తి లక్ష్మీనారాయణ, జివిఎల్ నాగేశ్వరరావు, మోటమర్రి నరసింహారావు, పల్నాడు జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు గుడివాడ గురునాథం పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ: యువత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు, ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగాలని పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుడివాడ చిన్న గురునాథం అన్నారు. మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు గుడివాడ చిన్న గురునాథం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తెల్లాకుల రాజేష్ ఖన్నా,ఆర్యవైశ్య సంఘ నాయకులు మోటమర్రి నరసింహారావు, సన్నీశెట్టి లక్ష్మీనారాయణ,దివ్వెల పుల్లారావు,అడ్డగిరి జగదీష్,మద్ది శ్రీనివాసరావు,గజవల్లి పవన్ కుమార్, మండవ కిరణ్ కుమార్, సుబ్రహ్మణ్యం, గట్టుపల్లి శ్రీనివాసరావు, గుడిపాటి చంద్రశేఖర్, కన్నెగండ్ల కోటేశ్వరరావు, ఖాజ్జయం విజయలక్ష్మి, ఇమ్మాడిశెట్టి వెంకటేష్ కన్నెగండ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

కారు-ట్రాక్టరు డీ

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల పరిధిలోని ఉప్పలపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు స్వల్ప గాయాలపాలయ్యారు. వెల్దుర్తి నుండి మాచర్ల కు వెళ్తున్న టిడిపి ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి కాన్వాయ్ లోని వాహనం ఉప్పలపాడు గ్రామంలో నుండి బైపాస్ పైకి వస్తుండగా జరిగిన ప్రమాదంలో కందుల వెంకట్ రెడ్డి అనే వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని ఎస్ఐ శ్రీహరి దర్యాప్తు చేస్తున్నారు.

హోదా కోసం పోరాటం కొనసాగుతుంది: సీపీఐ

విశాలాంధ్ర-నరసరావుపేట : ఏపీకి ప్రత్యేక హోదా కోసం సీపీఐ, ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి తమ పోరాటాన్ని కొనసాగిస్తోందని సాధన సమితి నాయకులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామని ఆనాడు ప్రతిపక్ష హోదాలో వెంకటేశ్వర స్వామి సాక్షిగా బీజేపీ హామీ ఇచ్చి మాట తప్పిందని విమర్శించారు. దీంతో రాజధాని లేక రాష్ట్ర ప్రజలు కుమిలి పోతున్నారన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా సాధించలేని ఏ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. హామీల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న దీక్షలో భాగంగా మంగళవారం పల్నాడు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ ఎదుట నిరసన దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలను షేక్ హుస్సేన్ ప్రారంభించి ప్రసంగించారు. జిల్లా అధ్యక్షులు కాసా రాంబాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, గురజాల ఏరియా సీపీఐ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, పెదకూరపాడు ఏరియా సీపీఐ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, నాయకులు దాసరి వరహాలు, ఉప్పలపాటి రంగయ్య, నాయకులు జక్రం, డేవిడ్, జమ్మలముడి వెంకటేశ్వర్లు, కోయ శీను, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ల సేవలు విలువ కట్టలేము : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కరోన సమయంలో వైద్యం అందిస్తూ ప్రాణాలను కోల్పోయిన డాక్టర్ల సేవలను విలువ కట్టలేమని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచి ఆధ్వర్యంలో కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రజలను కాపాడే క్రమంలో చనిపోయిన వైద్యులకు నివాళులర్పించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచాన్ని మొత్తాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి నుండి ప్రజల ప్రాణాలను కాపాడటంలో ప్రముఖ పాత్ర పోషించిన డాక్టర్ల సేవలను, ధైర్యసాహసాలను సమాజం ఏప్పటికి గుర్తుంచుకుంటుందన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని భారత ప్రభుత్వం జనవరి 30వ తేదిని కోవిడ్ డాక్టర్ మర్ట్స్‌డే గా జరుపుతున్నదని తెలిపారు. కరోనా సమయంలో రోగులకు వైద్యం అందించే క్రమంలో మరణించిన వైద్యులకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, గుంటూరు బ్రాంచి అధ్యక్షులు డాక్టర్ నూతక్కి శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని మిగిల్చారు

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న పార్టీ, నేడు అధికారంలో ఉన్న పార్టీలు ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. వైసీపీ మూడు ముక్కలాటతో కొత్త ఆటకు తెరలేపిందని మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అనేక కార్యక్రమాలు చేపడితే బీజేపీ రాష్ట్రాభివృద్ధికి సహకరించడం లేదని నిందిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ వల్లూరు జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో బీజేపీ విజయసంకల్ప పాదయాత్ర(విజయ సంకల్ప సభ) ముగింపు సభ మంగళవారం గుంటూరు హిందూ కాలేజ్ గ్రౌండ్స్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పురందేశ్వరి మాట్లాడుతూ అమరావతే రాజధాని అన్న మాటకు కట్టుబడి బీజేపీ రూ.2500 కోట్లు రాజధానికి కేటాయించిందని, అనంతపురం నుంచి రూ.29 వేల కోట్లతో రాయలసీమను రాజధానితో కలుపుతూ రహదారులు నిర్మించడానికి చేసిన ప్రతిపాదనలు రాజధాని అమరావతే అని విశ్వసించటమే కారణమని అన్నారు. విజయవాడ బెంజి సర్కిల్, కనకదుర్గా ఫ్లై ఓవర్‌లు కూడా రాజధాని అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖాదీ కమీషన్ మెంబర్ లలిత్ షా, వనమా నరేంద్రకుమార్, మధుకర్ జి, బిట్రా శివన్నారాయణ, చందు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాష్ కొట్టు.. పట్టా పట్టు..!

- ఖరీదైన భూమి హాంఫట్...?
- రెవిన్యూ కార్యాలయ అధికారి లీలలు
- మరో రెండు రోజుల్లో బదిలీపై వెళ్లే అవకాశం



క్యాష్ కొడితే పట్టాలు ఇస్తారు....?

విశాలాంధ్ర-గురజాల : ప్రభుత్వానికి, పేదలకు చెందాల్సిన ఖరీదైన స్థలం రెవెన్యూ కార్యాలయంలోని ఒక అధికారి ధనదాహం వలన అధికార పార్టీ నేతల చేతుల్లోకి మారిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పేదల ఇళ్ల పట్టాలకు ప్రభుత్వ కార్యాలయాలకు అనువుగా ఉండే స్థలాన్ని ఒక రెవిన్యూ అధికారి కొందరు వ్యక్తులకు సొంత ప్రయోజనాల కోసం అప్పనంగా రాసిచ్చిన సంఘటన గురజాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణ ప్రజలు చర్చించుకుంటున్న దాని ప్రకారం రెవిన్యూ కార్యాలయంలోని ఒక ప్రభుత్వ ఉద్యోగి మరో రెండు రోజుల్లో బదిలీ కానుండడంతో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అర్ధరాత్రి వరకు కార్యాలయంలోనే ఉండి పోరంబోకు భూములు, అసైన్డ్ భూములు సదరు నేతల పేర్లు మీద రాయించుకున్నట్లు సమాచారం. మండల పరిధిలో కొందరు అధికార పార్టీకి చెందిన నాయకులు ఆయా గ్రామాల్లో ప్రభుత్వ స్థలాన్ని తమ బినామీ పేర్లపై రాయించుకునేందుకు సదురు అధికారికి డబ్బులు ఇచ్చారనే వార్తలు కూడా మండల పరిధిలో పెద్దఎత్తున ప్రచారం జరుగుతుంది. గురజాల పట్టణంలో భారీ మొత్తంలో ఖరీదైన భూమిని కొందరు నాయకులకు సంబందించిన బినామీల పేర్లతో రాసినట్లు సమాచారం. కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు నామమాత్రంగా పనిచేస్తున్న సదరు అధికారి సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బిజీబిజీగా పనిచేస్తున్నట్లు ఆ కార్యాలయంలోనే కొంతమంది చర్చించుకోవడం గమనార్హం. అయితే మరో రెండు రోజుల్లో ఆ అధికారి బదిలీ అవుతారనే ప్రచారం జరుగుతుండడంతో వచ్చిన కాడికి దండుకుందామనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అయితే సదరు అధికారి ఇంత చేస్తున్న ఉన్నత అధికారులకు తెలియదా లేక తెలిసి కూడా అధికార పార్టీ నేతలు కావడంతో పై అధికారులు కూడా తమకు పట్టనట్లు ఉన్నారా అనే విషయంపై ప్రజల్లో చర్చ నడుస్తోంది. అయితే ఎవరు ఎన్ని అనుకుంటున్నా తమకు సంబంధం లేనట్లుగా అర్ధరాత్రి వరకు అధికార పార్టీకి చెందిన నాయకులు ఆ కార్యాలయంలోనే కనిపిస్తున్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

కార్మిక సోదరులకు అండగా వైసీపీ: బోల్లా

విశాలాంధ్ర-వినుకొండ: కార్మిక సోదరులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కలను నేడు తన ద్వారా నెరవేరటం చాలా సంతోషంగా ఉందని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండలోని శ్రీశైలం రోడ్‌లో మంగళవారం ఆటోనగర్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రగతి మోటార్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని, యువతతో కలిసి బైక్ నడిపారు. చెక్ పోస్టు సెంటర్ వద్ద అసోసియేషన్ సభ్యులు భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అక్కడి నుండి శ్రీశైలం రోడ్ లో నిర్మించనున్న ఆటోనగర్ శంకుస్థాపన కార్యక్రమంకు చేరుకొని, సకలమతాల పార్ధనలతో ఆటోనగర్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వాడే ఈ బ్రహ్మనా యుడు అన్నారు. ఆటోనగర్ నిర్మాణానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినుకొండను అనేక రకాలుగా అభివృద్ధి చేసే అవకాశం దేవుడి ద్వారా మీరు నాకు ఇచ్చారని తెలిపారు. ముస్లిం సోదరులు ఐక్యంగా ఉండాలని, టీడీపీ నాయకులు చెప్పే అబద్ధపు మాటలను విని మీ భవిష్యత్తును పాడు చేసుకోకుండా, సక్రమైన మార్గంలో మెలగాలని సూచించారు.

పార్టీ బలోపేతానికి నడుం బిగించాలి

విశాలాంధ్ర-అచ్చంపేట : అచ్చంపేట, క్రోసూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసే విధంగా సైనికులుగా పనిచేయాలని వారు చేసే అవినీతిని ప్రజలకు వివరించాలని అన్నారు. పనిచేసిన వ్యక్తికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని చెప్పారు. మండల నాయకులు ప్రతి గ్రామంలో మన ఇంటికి మన కొమ్మాలపాటి, బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించి రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క బూత్‌లోని ఓటర్ లిస్టులో వెరిఫికేషన్ చేసి దొంగ ఓట్లు ఉంటే ఈఓఆర్‌డీకి వినతిపత్రం ఇవ్వాలన్నారు. తెలుగు యువత నిరుద్యోగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట, క్రోసూరు మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, షేక్ చిన్న భాష, నల్లమేకల వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు బత్తుల శ్రీనివాసరావు, జువా రామారావు, ఏపూరి నాగేశ్వరరావు, పిల్లకత్తుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ.. జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్రంలో మద్యం ఏరులై ప్రవహిస్తుందని మద్యం వల్ల 70 శాతం కుటుంబాలు తీవ్ర దుర్భిక్షం పాలవడంతో పాటు అనారోగ్యాల బారినపడుతున్నారని, తాగుడుకు బానిసై చిన్న వయసులోనే ఆరోగ్యాలు కోల్పోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చెరుకుపల్లి నిర్మల తెలిపారు. ముందుగా గాంధీజీ వర్ధంతి సందర్భంగా గడియార స్తంభం సెంటర్‌లో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆమె మాట్లాడుతూ చిన్న వయసులోనే మహిళలు భర్తను కోల్పోయి కుటుంబ పోషణ కోసం ఆర్థిక భారాన్ని పూర్తిగా మోయవలసి వస్తుందని, మద్యం వల్ల కుటుంబంలో, సమాజంలో హింసతో పాటు నేర ప్రవృత్తి పెరుగుతున్నదన్నారు. తాము అధికారంలోకి వస్తే మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తామని నమ్మబలికి ఓట్లు గడించి గద్దెనెక్కిన ప్రభుత్వాలు ఏరు దాటిన తర్వాత తెప్పతగలేసిన చందంగా వ్యవహరిస్తున్నాయని ఎద్దేవాచేశారు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి ప్రధాన వనరుగా చూసుకుంటున్నాయి. ఈ నెల 31వ తేదీన విజయవాడలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 'మద్యంపై యుద్ధం' అనే నినాదంతో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నదని నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనవలసిందిగా ఆమె కోరారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు దుర్గ, ఏడుకొండలు, వెంకటేశ్వరమ్మ, కుమారి, బొద్దు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ చూపిన మార్గం ఆదర్శనీయం: వక్తలు

విశాలాంధ్ర-గుంటూరు : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఆర్వో లక్ష్మీకుమారి, కలక్టరేట్ ఏఓ పూర్ణచంద్ర రావు, డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, చేనేత, జౌళి శాఖ ఏడీ వి.వనజ, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



టీడీపీ తూర్పు కార్యాలయంలో: గాంధీజీ వర్ధంతి సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఆ పార్టీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మొహమ్మద్ నసీర్ పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు కొనకళ్ల సత్యం, తల్లం సత్యనారాయణ(కన్నా), చీతిరాల హేమంత్, డోగిపర్తి బద్రినాద్, మద్దుల సత్యం గుప్తా, బత్తిన శంకర్, శ్రీను నాయక్, మహంకాళి నరసింహరావు, వేములకొండ శ్రీనివాస్, సురే శ్రీనివాస్, ఏడుకొండలు, బ్రాహ్మసాని శ్రీనివాస్, ఖాసీం వలి, ఇమ్రాన్, రీయాసత్ తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరిలో: సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకొని స్వాతంత్ర్యం సిద్ధించేలా చేసిన మహనీయుడు మహాత్మాగాంధీజీ మార్గం ఆదర్శనీయమని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్టి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, మంగళగిరి పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు, తోట పార్ధసారథి, మంగళగిరి పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో: స్వాతంత్ర సమర యోధుడిగా అహింసా వాదిగా యావత్ భారతాన్ని ప్రభావితం చేసిన మహాత్మాగాంధీ వ్యక్తిత్వం, ఉద్యమ కార్యాచరణ ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అన్నారు. వెంకట్రావు ఆధ్వర్యంలో శర్మ హాస్పిటల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, మండవ గోపాలరావు, అద్దంకి మురళి, బెజ్జం రామ కృష్ణారావు, కొర్రపాటి విజయ్ కుమార్, గుద్దంటి నాగేశ్వరరావు, పోతాబత్తిని శ్రీనివాసరావు, బచ్చే షేక్ కరిముల్లా, శ్రీనివాసరావు మాస్టర్ పాల్గొన్నారు.